www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 254 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3బుధవారం,డిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 254 | Rangareddy | Editor : Yela.Purushotham | 3, wednesday, December ,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

## నగరనిజం
## జిల్లా అనుబంధం

## జీడిపల్లి సర్పంచ్‌గా మామిళ్ల ప్రణయ్ నామినేషన్ దాఖలు



మెదక్ బ్యూరో /నగర నిజం: మనోహరాబాద్ : మండలంలోని జీడిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా మామిళ్ల ప్రణయ్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా 8వ వార్డ్‌కు రంగు గణేష్ గౌడ్, 5వ వార్డ్‌కు రంగు వినోద్ గౌడ్ నామినేషన్లను బలపరిచిన కురుడోల రాజు, కమ్మరి కార్తీక్ చారి, పట్నం నవీన్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ గూడెం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పొట్ట లక్ష్మి..



పాలేరు డిసెంబర్.02.( నగర నిజం బ్యూరో)ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం.గ్రామ పంచాయతీఎన్నికలు దగ్గర పడటంతో రాజకీయాల వేడి సెగ అంటుంది.పల్లెలో పట్నాలలో పండగ వాతావరణం తలపిస్తుంది,అమ్మ గూడెం గ్రామానికి చెందిన,గ్రామ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న పొట్ట చంద్రశేఖర్ సతీమణి అయిన పొట్ట లక్ష్మిమంగళవారం నామినేషన్ కార్యక్రమానికి భారీ ర్యాలీగా బయలుదేరటం జరిగినది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క,అవకాశం ఇస్తే అమ్మ గుడెం ని ఒక్క ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని గ్రామానికి కావాల్సిన అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని, గ్రామానికి కావాల్సిన కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఐదో వార్డ్ అభ్యర్థిగా భారత కమ్యూనిస్టు పార్టీ తరపున నామినేషన్ వేసిన మరిశెట్టి విజయ దుర్గ..



పాలేరు డిసెంబర్.02.( నగర నిజ బ్యూరో)..ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం.గ్రామ పంచాయతీఎన్నికలు దగ్గర పడటంతో రాజకీయాల వేడి సెగ అంటుంది.పల్లెలో పట్నాలలో పండగ వాతావరణం తలపిస్తుంది, నేలకొండపల్లి గ్రామానికి చెందిన,ఐదో వార్డ్ అభ్యర్థిగా భారత కమ్యూనిస్టు పార్టీ తరపున మారి శెట్టి విజయ దుర్గ – మారి శెట్టి వెంకటేశ్వరావు సతీమణి అయిన మంగళవారం నామినేషన్ ప్రక్రియ,కార్యక్రమానికి భారీ ర్యాలీగా బయలుదేరటం జరిగినది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క,అవకాశం ఇస్తే నేలకొండపల్లి గ్రామాన్ని ఒక్క ఆదర్శగ్రామముగా తీర్చిదిద్దుతానని గ్రామానికి కావాల్సిన పలు అభివృద్ధికి కార్యక్రమాలు ముందుండినడిపిస్తానని,గ్రామానికి కావాల్సిన కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## శంకరగిరి తండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భానోత్ భారతి నామినేషన్ దాఖలు



ఖమ్మం:(నగరం నిజం ప్రతినిధి) డిసెంబర్ 2,ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం శంకర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భారతి ( భర్త బాబు ) నిన్నా రాజేశ్వరపురం లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మా కుటుంబానికి మూడుసార్లు ఆకాశం కల్పించారు. ఈసారి కూడా మరో అవకాశం ఇస్తే శంకరగిరి తండా ను అభివృద్ధిలో ముందు ఉంచుతానని తెలిపారు.

## “ఐదు సార్లు గెలిపించారు మరోసారి ఆశీర్వదించండి పాదాభివందనంతో శివగోని పెంటా గౌడ్ ఘాటు వ్యాఖ్యలు”



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల లింగారెడ్డిపేట్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా శివగోని పెంటా గౌడ్ నామినేషన్ దాఖలు చేసుకున్నారు. గ్రామ అభివృద్ధిపై స్పష్టమైన దృష్టి, ప్రజల పై నిస్వార్థ సేవాభావం, గెలుపును వరుసగా అందించిన గ్రామ ప్రజల స్నేహాయిఇవన్నీ నామినేషన్ వేడుకలో స్పష్టంగా ప్రతిఫలించాయి. నామినేషన్ కోసం వచ్చిన ప్రజల సందడి, భారీ హాజరు, పెంటా గౌడ్ ప్రజల్లోని స్థానం మళ్లీ ఒకసారి చూపించింది.నామినేషన్ అనంతరం అభ్యర్థి పెంటా గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. “మీరందరూ ఐదు సార్లు నన్ను గెలిపించారు. మీకు నేను ఎంత సేవ చేసినా తక్కువే. నా శక్తి మొత్తం ఈ గ్రామం కోసం వినియోగించినా, మీ ఋణం తీర్చలేను” అని అన్నారు. ప్రజల్లో తనపైన ఉన్న నమ్మకాన్ని జ్ఞాపకం చేస్తూ, “పిలిచిన ప్రతి సారి నేను మీ మధ్య ఉన్నాను. ఎప్పుడూ ఉన్నాను రాబోయే రోజుల్లో ఇంకా దూకుడు అభివృద్ధి తీసుకొస్తాను” అని స్పష్టంగా చెప్పారు.నామినేషన్ సమయంలో 500 నుండి 1000 మంది వరకు గ్రామస్తులు హాజరవడం పెంటా గౌడ్‌ను మరింత ఉత్సాహపరిచింది. ఈ సందర్భంలో ఆయన భావోద్వేగానికి లోనై మాట్లాడుతూ, “ఇన్ని మంది స్వచ్ఛందంగా వచ్చి నన్ను ఆశీర్వదించడం నాకు గర్వకారణం. మీ అందరికీ శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నాను” అని అన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రేమ, గౌరవం, నమ్మకం తన జీవితంలో అతి పెద్ద బలం అని తెలిపారు.గ్రామాభివృద్ధిపై మాట్లాడుతూ పెంటా గౌడ్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. “ఈ గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, స్వచ్ఛమైన నీటి వసతి, విద్యుత్ సమస్యలు, కాలువల విస్తరణఇవన్నీ పూర్తి చేయడం నా బాధ్యత. మాటలు కాదు పనులు మాట్లాడాలి. ఐదు సార్లు గెలిపించిన గ్రామం ఇలా ఉండకూడదు. ఇప్పుడు గ్రామం సంపూర్ణ అభివృద్ధి దిశగా ముందుకు సాగాల్సిన సమయం వచ్చింది” అని మండిపడ్డారు.అతను మరోసారి ప్రజల్ని ఉద్దేశించి, “నన్ను మరలా గెలిపించండి నేను గ్రామాభివృద్ధిని వేగవంతం చేస్తాను. ఎవరి ఒత్తిడికీ లొంగకుండా, ఎవరి కోసం కాదు మీ కోసం పనిచేస్తాను. మన లింగారెడ్డిపేట్ ఎలా ఉండాలో, అందరూ చూపేలా అభివృద్ధి చేస్తాను” అని తెలిపారు.నామినేషన్ సమయంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు భారీగా హాజరై తమ మద్దతును తెలియజేశారు. గ్రామంలో పూర్వం చేసిన పనులు, అందించిన సహాయాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు పెంటా గౌడ్‌కు సంఘీభావం తెలిపారు.లింగారెడ్డిపేట్ సర్పంచ్ పోటీలో శివగోని పెంటా గౌడ్ ప్రవేశం గ్రామ రాజకీయాలకు కొత్త ఊపు తెచ్చింది. ప్రజా మద్దతు, అభ్యర్థి హామీలు, ఆయనకు ఉన్న పూర్వ అనుభవంఈ ఎన్నికలో ప్రధాన చర్చాంశాలుగా మారాయి.

## రాహుల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం



షాద్ నగర్, 1 డిసెంబర్ (నగర నిజం) :కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం అయ్యప్ప సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్పమాలధారులకు అన్నప్రసాదం నిర్వహించారు. మాజీ వార్డ్ నెంబర్ సభ్యుడు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి రాహుల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఎర్రవెల్లి ప్రసన్న నాగరాచారి, మాజీ ఎంపిటిసి మాదారం కృష్ణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ టి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి చారి, బండి కృష్ణ, దాసరి నరసింహ, ఆంజనేయులు, కొండ రెడ్డి విష్ణుమూర్తి, వడ్ల విట్టల్ చారి, ఎలక్ట్రిషన్ బాలు, ఎయిర్టెల్ మల్లేష్, ఉమేష్ చంద్ర, కౌశిక్ గౌడ్ అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండోనిగూడలో పసుల బుచ్చయ్య ప్రచారానికి మంచి స్పందన



షాద్ నగర్, 2 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండలంలోని బండోనిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారం వేగం అందుకుంది. సర్పంచ్ అభ్యర్థి పసుల బుచ్చయ్య ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రతి ఇంటిని సందర్శిస్తున్నారు. గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లేస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రజలతో మాట్లాడిన బుచ్చయ్య, “మీ బిడ్డగా మీ అన్నగా మీ తమ్ముడిగా మీలో ఒకడిగా నన్ను భావించి, మీ ఓటుతో ఆశీర్వదించాలని కోరుతున్నాను. గ్రామ అభివృద్ధే నా లక్ష్యం” అని పేర్కొన్నారు. బండోనిగూడలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రజలతో కలిసి ముందుకు తీసుకెళ్లడం తన ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

## మనోహరాబాద్‌లో కాంగ్రెస్ శోభాయాత్ర మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్ నామినేషన్ దాఖలు




మెదక్ బ్యూరో : నగర నిజం: మనోహరాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అధినేత జూపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థి మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్ ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఎరకాల నరసింహ, జున్నోజి నరసింహ చారి, దండు సత్యనారాయణ, కనిగిరి నరసింహ, కనిగిరి వెంకటేష్, ఎర్రోళ్ల వెంకటేష్, కర్రె మల్లేష్, పెద్దింటి చంద్రయ్య, ఐలేష్ యాదవ్, జున్నోజి రంగాచారి, ఎరుకలు వెంకటేష్, మద్దూరి హర్షవర్ధన్ గౌడ్, మేడ్చల్ రామస్వామి, పెద్దింటి యాదగిరి, సర్వేంద్ గౌడ్, సాత్విక్ గౌడ్, కుమ్మరి శ్రీపాల్, కుమ్మరి మహిపాల్, చీర్ల నాగరాజు యాదవ్, పసుల రమేష్, ధర్మేష్, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.
కాలకల్ మరియు మనోహరాబాద్ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు. సుమారు 500 మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, మండలంలోని వివిధ ప్రాంతాల్లో ర్యాలీ సందడి చేసింది.సర్పంచ్ అభ్యర్థి నవ్య నాగరాజ్ గౌడ్ నామినేషన్ కార్యక్రమం కాంగ్రెస్ శక్తి ప్రదర్శనగా నిలిచింది

# బండోనీగూడలో బిఆర్ఎస్ అభ్యర్థి జెట్ట కుమార్ కుర్మా ప్రచారం వేడెక్కింది



షాద్ నగర్, 2 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండలంలోని బండోనీగూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జెట్ట కుమార్ కుర్మా ప్రచారం వేగంగా కొనసాగుతోంది. గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభ్యర్థి చేసిన సేవలు, చేయదలచిన అభివృద్ధి పనులు వివరించారు.గ్రామ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని జెట్ట కుమార్ కుర్మా హామీ ఇచ్చారు. యువత, మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ప్రచారం మరింత ఉత్సాహభరితంగా మారింది. స్థానికంగా ఎన్నికల సందడి మరింతగా కనిపిస్తోంది.

# వెంకమ్మగూడలో బిఆర్ఎస్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ ప్రచారం జోరుగా



షాద్ నగర్, 2 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ ఇంటింటి ప్రచారం మరింత వేగం పుంజుకుంది. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తోడుగా తలపట్టుకుని ప్రజలను కలుసుకుంటూ అభ్యర్థి సేవలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని, శాశ్వత పరిష్కారాలు తీసుకొస్తానని అశోక్ హామీ ఇచ్చారు. యువత నుంచి మహిళలు, కార్మికుల వరకూ పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రచారానికి ఉత్సాహాన్ని తెచ్చింది. ఎన్నికలు దగ్గరపడుతుండటంతో గ్రామంలో రాజకీయ వేడి స్పష్టంగా కనిపిస్తోంది.


# హెూటళ్లు, లాడ్జీల భద్రతపై బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి కీలక ఆదేశాలు




కుత్బుల్లాపూర్,డిసెంబర్2(నగర నిజం ప్రతినిధి):ప్రజా భద్రతను పెంపొందించడం, చట్టపరమైన నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం లక్ష్యంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఒక కీలక సమావేశం జరిగింది. సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో బాలానగర్ డివిజన్‌లోని హెూటళ్లు, లాడ్జిల యజమానులు, నిర్వాహకులు, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడంలో హెూటల్ యాజమాన్యాలు, స్థానిక పోలీసుల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు.తదనంతరం ఏసీపీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.అతిథుల వివరాలు (విసిటర్, గెస్ట్ రిజిస్టర్) సక్రమంగా నమోదు చేసి, వాటిని రోజువారీగా స్థానిక పోలీసులకు సమర్పించాలని సూచించారు. అతిథుల నుంచి చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా సేకరించాలని ఆదేశించారు. హెూటల్ ప్రాంగణంలో పటిష్టమైన సీసీటీవీ కెమెరాలు, తగినంత బ్యాకప్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.మైనర్లకు రూమ్‌లు కేటాయించడం పట్ల కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. అలాగే హెూటల్ ప్రాంగణంలో పెద్ద సమావేశాలు, శిక్షణా తరగతులు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందిగా సూచించారు.“హెూటళ్లు, లాడ్జిలలో వ్యభిచారం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రజా భద్రతకు ముప్పు కలిగించే నిర్లక్ష్యం కనపడితే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటాం,” అని ఏసీపీ నరేష్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశం ద్వారా అన్ని సంస్థలు చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటించి, బాలానగర్ డివిజన్ పరిధిలో సురక్షితమైన వాతావరణం నెలకొల్పాలని పోలీసులు కోరారు.

# అంతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 2 ::వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంలోని అంతారం గ్రామంలో గ్రామస్తులు ఆంజనేయ స్వామి ఆలయాన్ని భక్తి శ్రద్ధలతో పునః నిర్మాణం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతారం గ్రామంలో గ్రామస్తులు ఆంజనేయ స్వామి ఆలయాన్ని భక్తి శ్రద్ధలతో పునః నిర్మాణం చేయడం సంతోషకరమని అన్నారు. దేవాలయ పరిసరాల అభివృద్ధికి తన వ్యక్తిగత నిధులు నుండి ఆర్థిక సహాయం పట్నం మహేందర్ రెడ్డి అందించారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,మాజీ ఎంపిటీసీ శాంతు,గడ్డలి రవీందర్,ఆలయ కమిటీ సభ్యులు చల్లా సంపత్ కుమార్, పుల్ల ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఉప్పరి నర్సింలు మేస్త్రి, వడ్ల రాములు, అజ్జు, పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు, కోస్గి ఆశన్న, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో..

- డిసెంబర్ 4న శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 2 ::::వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పట్టణంలోని తన నివాసంలో డిసెంబర్ 4వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు. తాండూరు నియోజకవర్గంలోని మాల ధరించిన అయ్యప్ప స్వాములు, పట్టణ ప్రముఖులు, నాయకులు, ప్రజలు హాజరుకావాలని ఈ సందర్భంగా విన్నవించారు.

# బిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఖబర్దార్..

- హెచ్చరించిన తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- బిఆర్ఎస్ మద్దతుదారులపై బెదిరింపులకు పాల్పడి దాడి చేయడం హేయమైన చర్య
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు, ఓటమిలను ప్రజలే నిర్ణయిస్తారు
- మీడియా సమావేశంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి




నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 2 :::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఖబర్దార్.., ఊరుకునేది లేదని హెచ్చరించారు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బషీరాబాద్ మండలం కొత్లాపూర్ – బి గ్రామానికి చెందిన జాగీరు రాములుపై కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ సింగ్ , రమేష్ , సంజీవులు బెదిరింపులకు పాల్పడి దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దౌర్జన్యాలు, రౌడీయిజం చేస్తూ దిగజారి పోతున్నారని విమర్శించారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ మద్దతుదారులపై బెదిరింపులకు పాల్పడడం సబబు కాదని అన్నారు.ఇటువంటి చర్యలు తాండూరులో సిగ్గుచేటని అన్నారు.కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు, ఓటమిలను ప్రజలే నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, నరేందర్ గౌడ్, వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్ శేఖర్ తదితరులు ఉన్నారు.

# తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సౌమ్యుడు

- హయంలో చేసిన అభివృద్ధి ఏమీలేదు
- ధ్యేయంగా
- ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యేలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు స్పష్టీకరణ

నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 2 :::వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సౌమ్యుడని, అభివృద్ధి ధ్యేయంగా




ముందుకు వెళుతున్నారని డిసిసిబి ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వం హాయంలో దౌర్జన్యాలకు పాల్పడింది వారేనని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ హయంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా సర్పంచులు గెలవనున్నట్లు వివరించారు.గత పాలనలో రౌడీయిజం, గుండాయిజం మారిందని, కాంగ్రెస్ హాయంలో ప్రతి ఒక్కరూ ఎవరి పని వారు చేసుకుంటూ సంతోషంగా ఉన్నారని అన్నారు.బెల్కటూర్ బ్రిడ్జి మూడు కోట్లతో ముగింపు దశలో ఉందని గుర్తు చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, అంకిత్, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు

# తప్పుడు నివేదికలతో కలెక్టర్ ను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ అధికారులు

- ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్త ఏజెన్సీకి అడుగడుగున ఆటంకాలు సృష్టిస్తున్న అధికారులు




వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 2 వనపర్తి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇదివరకు అంబెనిస్ ఏజెన్సీ ఐ ఎచ్ ఎఫ్ ఎమ్ సర్వీసులు నిర్వర్తిస్తుండగా సెప్టెంబర్ నెల 30వ రోజుతో పాత ఏజెన్సీ గడువు పూర్తి కావడంతో తాత్కాలికంగా సేవలోనికి విజయేంద్ర అనే కొత్త ఏజెన్సీ నీ తీసుకోవడం జరిగింది. కానీ ఆ ఏజెన్సీకి ఆసుపత్రి అధికారులు మరియు ఇతర యూనియన్ నాయకులతో ఇబ్బందులు తప్పడం లేదు బయోమెట్రిక్ అటెండెన్స్ ఏ కరెక్ట్ అంటూ అధికారులు, కాదు మాన్యువల్ అటెండెన్స్ ఏ కరెక్ట్ అంటూ యూనియన్ నాయకులు గందరగోళం సృష్టిస్తూ కొత్త ఏజెన్సీ ని ఇక్కట్ల పాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని వారు అన్నారు. ఇదివరకు బయోమెట్రిక్ అటెండెన్స్ కరెక్ట్ అంటూ ఇచ్చిన జీడీహెచ్ ఆర్ ఎం ఓ శివప్రసాద్, ఏవో శ్రీనివాసులు ఏజెన్సీ బయోమెట్రిక్ ద్వారా శాలరీ పే చేశాక బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పంటూ ఈ మధ్యకాలంలో పత్రిక ద్వారా ప్రకటించడం జరిగింది. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న మల్లికార్జున్ ఉద్దేశపూర్వకంగానే కొత్త ఏజెన్సీ పై కొత్త నిబంధనలు మరియు కొత్త నియమాలను పెట్టి ఏజెన్సీ విధులకు ఆటంకాలు సృష్టించడం తప్పుడు నివేదికలతో ఏజెన్సీని అస్తవ్యస్తం చేస్తున్నాడనీ ఇట్టి చర్యలపై జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరడం జరిగింది.

# వెంకమ్మగూడలో సర్వంచ్ అభ్యర్థి సాములయ్యకు కాంగ్రెస్ నేతల ఐక్య మద్దతు



షాద్ నగర్, 2 డిసెంబర్ (నగర నిజం) :వెంకమ్మగూడ గ్రామ అభివృద్ధికై అంకిత భావంతో పనిచేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతూ సర్పంచ్ అభ్యర్థి గుండాల సాములయ్య తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి ఈసారి జర్నల్ రిజర్వేషన్ రావడంతో గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమావేశమై ఆయనను బలపరిచారు.చదువుకున్న, గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేసే వ్యక్తిని ముందుకు తెచ్చే సమయం ఇదేనని భావించిన కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ అభ్యర్థిగా గుండాల సాములయ్యను ఏకగ్రీవంగా నిలబెట్టారు. సాములయ్యను గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో సాములయ్యను మెజార్టీతో గెలిపించేందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు హామీ ఇస్తూ, గ్రామ ప్రజల మద్దతు తమకు నమ్మకమని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు కండువా కప్పి ఆహ్వానించిన

- ఎమ్మెల్యే జనంపల్లి ఆనిరుద్ రెడ్డి



జడ్చర్ల: నగర నిజం డిసెంబర్ 2 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) జడ్చర్ల నియోజకవర్గం లో మంగళవారం నాడు భారీ చేరికలు మాచారం గ్రామం, బాలానగర్ మండలం,మాచారం గ్రామంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ %-% 35 మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లావుడ్య జైరామ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో బాలానగర్ మండలంలోని మాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లావుడ్య జైరామ్ , ఆయనతో పాటు గ్రామానికి చెందిన సుమారు 35 మంది బీఆర్ఎస్ యువకులు మరియు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజల సంక్షేమానికి, గ్రామాభివృద్ధికి నిజాయితీగా కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని విశ్వసించి నాయకులు పార్టీలో చేరడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలను ప్రతి గ్రామానికీ తీసుకెళ్లడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీకి చేరిన వారంతా ప్రజల మధ్య మరింత చురుకుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరేలా కృషి చేయాలని సూచించారు.గ్రామ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, మాచారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభ్యర్థితో పాటు ఇద్దరు మాత్రమే వెళ్లాలి

**• కందుకూరు సీఐ కే సీతారామ్**




మహేశ్వరం, డిసెంబర్ 02 , (నగరనిజం) :నామినేషన్ వేసే సమయంలో అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే వెళ్లాలని కందుకూరు సిఐ కే సీతారాం పేర్కొన్నారు. నేటి నుండి కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ వేస్తున్న సందర్భంగా ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయన తెలిపారు. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుందాం భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హుస్నాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు సిద్ధిపేట కాంగ్రెస్ నేతలకు ఆహ్వానం

**• తుంకుంట ఆంక్షరెడ్డి డీసీసీ అధ్యక్షురాలు, సిద్ధిపేట జిల్లా.**



మెదక్ బ్యూరో // నగర నిజం : సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీజడ్పీటీసీలు, కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా ు డిసెంబర్ 3, 2025 మధ్యాహ్నం 12 గంటలకు హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేయనున్నారు. ఈ వేడుకకు సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కుటుంబ సభ్యులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తుంకుంట ఆంక్షరెడ్డి డీసీసీ అధ్యక్షురాలు, సిద్ధిపేట జిల్లా కార్య కర్తలకు పిలుపు నిచ్చారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ లో చేరిక

**• కేఎల్ఆర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన గౌడ సంఘం నేతలు**



మహేశ్వరం, డిసెంబర్ 02, (నగరనిజం) :స్థానిక సంస్థల ఎన్నికల వేల బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్ కాంగ్రెస్ లో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో యాదగిరి గౌడ్ సహా గౌడ సంఘం నేతలు, పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేఎల్ ఆర్ మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై... పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి సర్పంచ్ అభ్యర్థిని భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. అమీర్ పేట్ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందేలా చేయాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించాలని కేఎల్ ఆర్ కోరారు. బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు, మహిళలకు అత్యధిక సీట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ కే దక్కుతుందన్నారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో పాత, కొత్త కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని మరోసారి కేఎల్ఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మద్ది కరుణాకర్ రెడ్డి, గుండెమోని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# వెంకమ్మగూడలో కాంగ్రెస్ అభ్యర్థి గుండాల వేణుగోపాల్ ప్రచారం వేగం



షాద్ నగర్, 2 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండలంలోని వెంకమ్మగూడ గ్రామంలో సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుండాల వేణుగోపాల్ ఇంటింటి ప్రచారాన్ని మరింత వేగంగా కొనసాగిస్తున్నారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలకు తన సేవలు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రచారంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు ప్రముఖంగా పాల్గొనడంతో గుండాల వేణుగోపాల్‌కు మంచి ప్రజాబలం లభిస్తోంది. గ్రామ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని, పారదర్శకంగా పనిచేసి వెంకమ్మగూడ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. యువత, మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో భాగస్వామ్యం కావడం ప్రచార వేగాన్ని మరింత పెంచింది. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో గ్రామ రాజకీయాలు ఉత్కంఠభరితంగా మారుతున్నాయి.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్



రాయికల్ డిసెంబర్ 02 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఒడ్డలింగాపూర్ క్లస్టర్ పరిధిలోని కొత్తపేట, అల్లిపూర్ నామినేషన్ కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్లు వేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దార్ నాగార్జున , ఎంపీడీవో చిరంజీవి , ఎస్ఐ సుధీర్ రావు, ఎం పి ఓ సుష్మ పాల్గొన్నారు.

# డిసెంబర్ 3 నుండి మూడవ విడత నామినేషన్ల స్వీకరణ

**• అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**



మెదక్ బ్యూరో : నగర నిజం: సంగారెడ్డి, డిసెంబర్ 02 : గ్రామ పంచాయతీ మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ విడతలలో 17 మండలాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ సజావుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు మూడవ విడతగా కల్హేర్, కంగ్టి ,మనూరు, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల పరిధిలోని 234 గ్రామ పంచాయతీలు,1960 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చునితెలిపారు. డిసెంబర్ 05 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# ముసాయిదా విత్తన బిల్లు 2025 పై అభిప్రాయ సేకరణ కలెక్టర్



మెదక్ బ్యూరో: నగర నిజం 02 డిసెంబర్ 2025కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముసాయిదా విత్తన బిల్లు 2025 బిల్లుపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలు విత్తన ఉత్పత్తిదారులు డీలర్లు రైతుల కు అవగాహన మరియు అభిప్రాయ సేకరణ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతులకు దాన్యమైన విత్తనాలను అందిస్తూ రైతుల యొక్క పెట్టిన పెట్టుబడి తగ్గ ఆదాయం పెంపొందించే విధంగా చట్టాల రూపకల్పనలో ఇటు రైతులకు అటు వ్యాపారులకు లాభం చేకూరే విధంగా సమతూకంగా ఎలాంటి కల్తీ విత్తనాలు విక్రయాలు లేకుండా, విత్తన ఉత్పత్తిదారులు నాణ్యమైన విత్తనాలను తయారు చేస్తూ రైతులకు అందించాలని లైసెన్స్ కలిగిన డీలర్ల ద్వారా మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ప్రతి విత్తనానికి బిల్లు తీసుకోవాలని రైతులకు సూచించారు అదేవిధంగా పాత విత్తన చట్టం మరియు విత్తన నియంత్రణ చట్టం లో ఉన్న లోపాలను సవరిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే విధంగా మరియు ఇతర భాగస్వాములకు లబ్ధి చేకూరే విధంగా ఈ నూతన ముసాయిదా విత్తన చట్టం 2025 పై అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన సలహాలను స్వీకరించి కేంద్ర వ్యవసాయ శాఖ వెబ్సైట్ నందు ఈనెల 11వ తేదీలోపు వారి సూచనలను సలహాలను పొందుపరచాలని సూచించారు ముఖ్యంగా విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ చట్టం 1985 లకు మరియు కొత్తగా ప్రవేశపెట్టబడిన ముసాయిదా విత్తన చట్టం 2025 కు గల తేడాలను వివరించడం జరిగింది ముఖ్యంగా గత కాలానికి అనుగుణంగా ఏర్పర్చినటువంటి విత్తన చట్టం మరియు విత్తన నియంత్రణ చట్టం లో పంటల రకాల నమోదు, విత్తల ధ్రువీకరణ, లైసెన్సు దందు లైసెన్స్ రద్దు రకాల చేర్పు, నోటిఫై చేసిన లకాలపై మాత్రమే నియంత్రణ తోటిఫై చేయాలి రకాలపై ఎలాంటి నియతుల లేకపోవడం శిక్షలు ప్రభావతంగా లేకపోవడం విత్తన నియంతరకు ఎలాంటి నిబంధన లేకపోవడం మోసపూరిత మరియు దాసిరకం నాణ్యత విత్తనాల పట్ల రైతుకు నష్టం జరిగిన సందర్భంలో పరిహారం చెల్లించే నిబంధన లేకపోవడం వల్ల రైతుకు ఆర్థిక నష్టం తో పాటుగా కల్తీ విత్తనదారుల పై తీవ్ర స్థాయిలో శిక్షలు లేకపోవడం వల్ల కల్తీ విత్తనాల విక్రయాలు ఎక్కువ అవుతుందో నేపథ్యంలో ముసాయిదా విత్తన చట్టం 2025లో విత్తనాలు మరియు వాటి బాధ్యత నియంత్రించడం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచేలా ఏర్పాటు చేయడం నకిలీ మరియు దాసిరకాల విత్తనాల విక్రయాల అరికట్టడం రైతుల హక్కులను పరిరక్షిస్తూ విత్తన దిగువతులను స్వేచ్చీకరించడం అదేవిధంగా విత్తన ఉత్పత్తిదారులకు స్వేచ్ఛాయుతంగా వ్యాపారం చేసుకునే విధంగా అవసరమైన కఠిన నియమ నియమాలను నిబంధన భారాన్ని తగ్గించడం తప్పులకు మరియు ఉల్లంఘనలకు సమర్థవంతమైన శిక్షణ అమలు చేయడం వంటి అంశాలపై అన్ని భాగస్వామ్యుల యొక్క సూచనలను సలహాలను స్వీకరించే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఈ దూతల ముసాయిదా విత్తన చట్టం 2025లో 10 అధ్యాయాలు 48 సెక్షన్లు పొందుపరచడం జరిగింది వీటి ద్వారా కేంద్ర విత్తన కమిటీల ఏర్పాటు ఇతర కమిటీల విధులు విత్తన రకాల నమోదుకు సంబంధించిన నిబంధనలు విత్తన ఉత్పత్తిదారులు విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు విత్తన వ్యాపారులు పంపిణీదారులు మరియు నర్సరీల నమోదు విత్తనవిక్రయ నియంత్రణ మరియు విత్తన ధ్రువీకరణ సమీక్ష మరియు అప్పిలు విత్తన విశ్లేషణ విత్తన పరీక్ష విత్తనాల దిగుమతి దేరాలు మరియు శిక్ష వడ్డీవి పొందుపరచడం సుదీర్ఘంగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీ నగేష్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవకుమార్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీ ప్రతాప్ సింగ్, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రావు ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4వ తేదీన..పట్నం రీనిష్ రెడ్డి ఆధ్వర్యంలో

**• శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం**




నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 2:::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో డిసెంబర్ 4వ తేదీన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం గురువారం ఉదయం 10.15 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి తనయుడు పట్నం రినిష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. తాండూరు నియోజకవర్గం అయ్యప్ప స్వాములు, ప్రజలు, నాయకులు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని తీర్థ మహాప్రసాదములనుస్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

# హెూటళ్లు, లాడ్జీలకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి కీలక ఆదేశాలు: భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు..!




కూకట్పల్లి డిసెంబర్ 02,(నగర నిజం ప్రతినిధి) :ప్రజా భద్రతను పెంపొందించడం, చట్టపరమైన నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం లక్ష్యంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం నిర్వహించారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాలానగర్ డివిజన్‌లోని హెూటళ్లు, లాడ్జిల యజమానులు, నిర్వాహకులు, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి హెూటల్ యాజమాన్యాలు, స్థానిక పోలీసుల మధ్య సమన్వయం తప్పనిసరి అని ఏసీపీ నరేష్ రెడ్డి నొక్కి చెప్పారు. అనంతరం ఏసీపీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అతిథుల వివరాలు (విసిటర్, గెస్ట్ రిజిస్టర్) పక్కాగా నమోదు చేసి, వాటిని రోజువారీగా స్థానిక పోలీసులకు సమర్పించాలి. అతిథుల నుంచి చెల్లుబాటు అయ్యే గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను సేకరించాలిని. తగినంత బ్యాకప్‌తో కూడిన పటిష్టమైన సీసీటీవీ కెమెరాల వ్యవస్థను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. మైనర్లకు రూమ్ కేటాయించటం పై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. హెూటల్ ప్రాంగణంలో ఏవైనా పెద్ద కార్యక్రమాలు, సమావేశాలు లేదా శిక్షణా తరగతులు నిర్వహించాలంటే పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి తగిన అనుమతి తీసుకోవాలన్నారు. పటిష్టమైన సెక్యూరిటీ స్కానర్లు, శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డుల వ్యవస్థతో కూడిన తగినంత భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెూటళ్లు, లాడ్జిల ప్రాంగణంలో వ్యభిచారం లేదా మాదకద్రవ్యాల అక్రమ రవాణాతో సహా ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని ఏసీపీ నరేష్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ప్రజా భద్రతకు ముప్పు కలిగించే ఏదైనా నిర్లక్ష్యం లేదా ఉల్లంఘన జరిగినట్లయితే, సంబంధిత యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. అన్ని సంస్థలు చట్టానికి అనుగుణంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలి, అని ఏసీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా అన్ని సంస్థలు చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటించాలని, తద్వారా డివిజన్ పరిధిలో సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించాలని బాలానగర్ పోలీసులు కోరుతున్నారు.

# గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**• సర్పంచ్ అభ్యర్థి రాజా గారి రేణుక రాజా గౌడ్**



రాయపోల్ మండలం, డిసెంబర్, 2,(నగర నిజం): వడ్డేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా రాజా గారి రేణుక రాజా గౌడ్. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయంగా 20 సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూ ఇప్పుడు వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీసీ మహిళగా రావడం వలన అతని భార్య రేణుక ఆశ వర్కర్ గా పనిచేస్తున్న ఆమెను గ్రామ ప్రజల కోరిక మేరకు జాబ్ ను రిజైన్ చేయించి సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని అన్నారు. ఆమె ఆశ వర్కర్ గా ఉండి గ్రామంలోని ప్రజలకు ఎన్న లేని సేవలు చేసి ప్రజల యొక్క గుర్తింపు పొందిందని తెలిపారు. ఇప్పుడు గ్రామ ప్రజలు దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క సువర్ణ అవకాశాన్ని మాకు కల్పిస్తే గ్రామ అభివృద్ధికి సేవ చేసుకుంటామని, ఈ సందర్భంగా ప్రజలను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందు, మహేష్, కృష్ణ, భాను, కనకరాజు ,రవి, కృష్ణ, నర్సింలు, శివ, బాలరాజు, గణేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు

నగరనిజం

3 బుధవారం,డిసెంబర్,2025

# కువైట్ -హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు

- విమానం ముంబాయి విమానాశ్రయం దారి మళ్లింపు
- విమానంలో 235 మంది ప్రయాణికులు
- విమానం సేఫ్ గా ల్యాండింగ్ కావడం తో ఊపిరి పిలుచుకున్న ప్రయాణికులు,అధికారులు
- శంషాబాద్ విమానాశ్రయంలో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది



రాజేంద్రనగర్,డిసెంబర్ 2(నగరనిజం ప్రతినిధి):కువైట్ నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి గుర్తుతెలియని అగంతకులు బాంబు బెదిరింపు మెయిల్ సందేశం పంపారు. దీంతో కువైట్ నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానాన్ని ముంబాయి విమానాశ్రయానికి దారి మళ్లించారు. మరోవైపు బాంబు బెదిరింపు నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది విస్తృతంగా సోదాలు నిర్వహించారు. విమానం సేఫ్ గా ల్యాండింగ్ కావడంతో అందులో ప్రయాణిస్తున్న 235 మంది ప్రయాణికుల తో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం నాడు కువైట్ నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానం ( 6ఈ 1234) లో బాబు పెట్టినట్లుగా గుర్తుతెలియని ఓ అగంతకుడు ఎయిర్ పోర్ట్ అధికారులకు మెయిల్ సందేశం పంపాడు. దీంతో అప్రమత్తమైన శంషాబాద్ విమానాశ్రయం అధికారులు.... కువైట్ నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానాన్ని ముంబాయి విమానాశ్రయానికి దారి మళ్ళించారు. విమానం ముంబాయి ఎయిర్ పోర్ట్ లో సేఫ్ గా ల్యాండింగ్ కావడంతో ప్రయాణికులతో పాటు అధికారులంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు బాంబు బెదిరింపు నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దింపి విమానాశ్రయంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు.

# ధర్మారెడ్డి పల్లి  సర్పంచ్ అభ్యర్థిగా కాసమల్ల సత్తయ్య

- నిరంతరం గ్రామ అభివృద్ధికై సేవకుడిగా పని చేస్తా



గజ్వేల్ మండలం, నవంబర్ ,2,(నగర నిజం): గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి బలపరిచిన ధర్మారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కాసమల్ల సత్తయ్య.ఈ సందర్భంగా కాసమల్ల సత్తయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.మొట్ట మొదటిసారిగా మా గ్రామమైన సర్పంచ్ అభ్యర్థిగా కాసమల్ల సత్తయ్యను బరిలో ఉన్నాను. నా యొక్క గెలుపు కోసమే మా యువత ముందుకు వచ్చారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అందరికీ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పట్ల అనుభవం పనిచేసే తత్వం సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. మాకు మా వార్డ్ మెంబర్లు అందరికీ మీ అమూల్యమైన ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గజ్వేల్ మండలంలో ప్రతి ఇంటికి అందుతున్నాయని తెలిపారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం మన్నారు గత ప్రభుత్వం మూలంగా గ్రామంలో అభివృద్ధికి నోచుకోలేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చిన రెండు సంవత్సరంలోనే అనేక అభివృద్ధిని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుఖేందర్ రెడ్డి,నర్సాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, సుమంత్, రాజు, నరసయ్య, మైసయ్య, స్వామి, యాదగిరి, నర్సింలు, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల నిబంధనలపై అభ్యర్థులకు ఎస్ఐ దామోదర్ సూచనలు





మర్కుక్ మండలం, డిసెంబర్ , 2,(నగరనిజం): మండల కేంద్రంలోని గ్రామపంచాయతీల్లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో, సర్పంచ్ మరియు వార్డు మెంబర్ పదవులకు నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులతో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ దామోదర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి, నామినేషన్ ప్రక్రియ, ఆచరణ నియమాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ఆయన వివరంగా అవగాహన కల్పించారు.ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడటం అందరి బాధ్యత అని ఎస్ఐ దామోదర్ తెలిపారు. అభ్యర్థులు పరస్పరం గౌరవంగా వ్యవహరించాలని, ప్రచారంలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అవగాహనతో, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని ఆయన కోరారు. వారితోపాటు ఏఎస్ఐ రవీందర్ పోలీస్ సిబ్బంది తదితరులున్నారు

# రాయపోల్ మండల పలు గ్రామాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



రాయపోల్ మండలం, డిసెంబర్, 2,(నగర నిజం):  మండలంలోని పలు గ్రామపంచాయతీ ఎలక్షన్స్ లో భాగంగా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవడంలో సహాయపడటానికి పోలీసు వారు వడ్డేపల్లి గ్రామాలలో కవాతు చేయడం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంలో తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై మానస మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. గ్రామాలలోని ప్రజా ప్రతినిధులతో ప్రజలతో ఎన్నికల నియమావళి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాల గురించి వివరించడం జరిగింది

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE